ప్రచురణయోగ్యమైన

**భారతదేశ సర్వోన్నత న్యాయస్థానము**

**క్రిమినల్ ఒరిజినల్ అధికారపరిధి**

**ట్రాన్సఫర్ పిటిషన్ (లు) (క్రిమినల్)నెం.125/2019**

**సునీల్ సైనీ మరియు ఇతరులు**

**...అర్జీదారులు(లు)** **వర్సెస్**

**హర్యానా రాష్ట్రము మరియు ఇతరులు**

**...ప్రతివాదు (లు)**

**తీర్పు**

1. బదిలీ అర్జీలో కోరిన ఉపశమనములు ఈ క్రింది విధముగా :

" భారత శిక్షాస్మృతి , సెక్షన్లు 148, 149, 186, 302, 307, 435, 436, 449, 395, 323, 326 మరియు ఆయుధ చట్టం,1959 సెక్షన్ 25 క్రింద, పోలీస్ స్టేషన్ జజ్జార్ లో 22.2.2016 తేదీ నటి ప్రాధమిక సమాచార నివేదిక (ఎఫ్ ఐ ఆర్ ) నెం.116 నుండి వెలువడిన " స్టేట్ ఒఫ్ హర్యానా వర్సెస్ సందీప్ అలియాస్ కాలా మరియు ఇంకొకరు అను శీర్షిక గల, జజ్జార్ అదనపు సెషన్స్ జడ్జి సమక్షమున పెండింగ్

లో ఉన్న ఎస్.సి.నెం.285/2016 అను కేసును న్యూ ఢిల్లీ లోని సమర్థమైన కోర్టుకు బదిలీ కొరకు”

2. 2016 లో హర్యానా రాష్ట్రంలోని జాట్ సమాజ సభ్యులు చేపట్టిన ఆందోళన సంగ్రహంగ అర్జీదారుల వ్యాజ్యలు. వారు, ప్రభుత్వ నియామకాల్లోనూ, మరియు విద్యా సంస్థలలోనూ రిజర్వేషన్లు కోరుతున్నారు. ఈ ఆందోళన సందర్భములో, జాటా సమాజసభ్యులు విద్వాంస మరియు దహన కొండ చర్యలు, అవి ఆరోపించినట్లుగా, అర్జీదారుల ఇళ్లకు గిడ్డంగులకు నిప్పుసెట్టుట ద్వారా వారి ప్రతి ఆస్తులను నిప్పంటెంచుట ద్వారా, సరిచేయిలేను నష్టం వాటిల్లింది.

3. చాలా పలుకుబడి కల్గి యున్నట్లుగా చెప్పబడుతున్న మరియు న్యాయవాద వర్గ అధ్యక్షుడుగా ఉన్న న్యాయవాదిపై ఒక ఆరోపణ చేయబడింది. పట్టించుకోని ఈ ఉపేక్ష కారణంగా, ఇద్దరు లేక ముగ్గురు ప్రధాన సాక్షులను ప్రత్యర్థి సాక్షులుగా ఒత్తిడి పెట్టినట్లు అంతేకాక , ప్రధాన సాక్ష్య పత్రాల్ని రికార్డులో ప్రవేశపెట్టలేదని ఆరోపించబడింది.

4. న్యాయవదిని మరియు అతని కొడుకును కోర్టుకు పిల్చుటకు , 1973 క్రిమినల్ ప్రొసీజర్ కోడ్, సెక్షన్ 319 క్రింద ఒక దరఖాస్తు దాఖలు చేయబడిందని, కానీ వారి దరఖాస్తు పై ప్రభుత్వ న్యాయవాది దృవీకరణ సంతకము చేయలేదని కూడా వారి యొక్క అభియోగము. వేరే కోర్టుకు ఈ కేసును బదిలీ చేయుటకు, ఈ పిటిషన్ ను దాఖలు చేయుట ద్వారా న్యాయప్రయోజనం నెరవేరుతుందని , అందుచేత పిటీషనరులు ఈ కోర్టు తలుపులను తట్టినారు.

5. ప్రతి ప్రమాణ పత్రము అంతేకాక అదనపు సాక్ష్య పత్రములను దాఖలు కొరకు, ప్రతివాదులు నెం.1,2 మరియు 3 ల ద్వారా దరఖాస్తులో ఋజువు చేయబడలేనని కొరబడింది, వాస్తవానికి ఈ కోర్టు యుండున్న మొదటి పిటీషనరు pw-2 గా పరీక్షించబడినాడు మరియు అతని వాంగ్మూలములో, నిందితులు ఎవరనేది తను గుర్తించలేక పోయినాడు. నిందితులలో ఒకరిని గుర్తించవలేనని pw-15 ఉద్దేశించబడినాడు . pw-15 ప్రేరేపణతో, సి ఆర్ పి సి సెక్షన్ 313 క్రింద కొందరు వ్యక్తుల్ని (ప్రశ్నలో ఉన్న న్యాయవాది) హాజరు కావాలని దరఖాస్తు దాఖలు చేయబడింది. అది తిరస్కరించబడింది.

6. సెక్షన్ 319 క్రింద దరఖాస్తును తిరస్కరిస్తూ ఇచ్చిన ఉత్తర్వు హై కోర్టు ద్వారా సమర్ధించబడిందని, వాస్తవానికి, పిటిషనరుల తరపు విద్యావంతుడైన న్యాయవాది వాదించెను. కేసు మొత్తం ఏదైతే ఉన్నదో అందులో శాంతి బద్రతలు పూర్తిగా క్షీణించాయని, ఫలితముగా మొత్తం నష్టం వాటిల్లిందని, పిటిషనరుల న్యాయవాది ప్రేత్యేకించి పేర్కొన్నారు. ఇద్దరు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారని కూడా ప్రేత్యేకించి పేర్కొనబడింది.

7. వివాదంలోని వర్గం వారి సర్వవ్యాపక పలుకుబడి దృష్టిలో పెట్టుకున్నట్లైతే, హర్యానా రాష్ట్రం లోని కోర్టులలో న్యాయం జరిగే అవకాశం లేదనేది వారి వాదన. అంతేకాకుండా అభియోగం నడుపుతున్న సభ్యులు కూడా న్యాయంగాను లేక నిర్భయంగాను తీసుకోవడంలేదు.

8. నేటికీ 42 మంది సాక్షులు పరీక్షించబడినట్లు మా యొక్క దృష్టికి తీసుకురాబడింది. ఈ దశలో నైనా కనీసం అవసరమైనది జరగడానికి మరియు న్యాయప్రక్రియలో విఘాతం

జరగకుండా ఒక స్వతంత్రుడు మరియు నిజాయితీ గల ప్రేత్యేక ప్రాసిక్యూటర్ ను ఈ కోర్టు ఆదేశించాలని పిటీషనర్ల తరపు న్యాయవాది ప్రత్యేకించి పేర్కొన్నారు. ఇంతకుముందే పరీక్షించబడిన సాక్షులను తిరిగి పిలవాల్సిన అవసరం ఉండవచ్చునని, ఆయన నివేదించారు .

9. మరోప్రక్క మొదటి ప్రతివాది –ప్రభుత్వం తరపున హాజరైన న్యాయవాది, 13-5-2022 న పబ్లిక్ ప్రాసిక్యూటర్ నియమించిబడినట్లు ప్రేత్యేకించి పేర్కొన్నారు. ఆయన 29.03.2003 నుండి పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా ఉన్నారని మరియు ఐ పి సి సెక్షన్ 302 క్రింద 500 కేసులను ఆంధోళన సంబందించిన రెండు మరియు రెండు పరువు కొరకు హత్యల కేసుల నిర్వహించినారు. మరీ ముక్యమైనది ఏమిటంటే పైన పేర్కొనట్లుగా నియమితుడైన పుబ్లిక్ ప్రాసిక్యూటర్ కు విరుద్ధంగా ఎటువంటి ఆరోపనలు లేవని కూడా ప్రత్యేకించి చెప్పబడి.

10. పిటిష్నర్ తరఫు న్యాయవాధి , మరొక ఫిర్యాదు కూడా చేసారు. సాక్షులుగా ఉన్న పిటీషినర్ ఎదిరి పక్షము నుండి, క్రమాపద్దతి లో బెదిరింపులు ఎదురుకుంటునట్లు పేరుకొనబడినది. అభ్యర్ధన చేసినప్పటికీ రక్షణ కల్పించలేదు అని ఆయన నేవేదించారు.

11. మొదటి-ప్రతివాది– ప్రభుత్వము తరపున న్యాయవాధి, 2018 సాక్ష్య రక్షణ యోబన ఉన్నాదని కూడా నివాదించారు. బెదిరింపులకు గురియైన సాక్షి, విచారిస్తూన న్యాయమూర్తికి , రెక్ పబ్లిక్ ప్రాసిక్యూటర్కు, లేక్ సంబందిత జిల్లా పోలీసు సూపరిండెంటుకు విన్నవించుకొనే హక్కు ఎప్పుడు ఉంటుంది. ఆఖరి విచారణ తేదీ నాటికి ఒకే ఒక్క విన్నపం అందినట్లు నివేదించారు.

12. కేసును రాష్ట్రం వెలుపలికి బదిలీ చేయడానికి సంబంధించి కాలం గడిచిన కారణంగా, మరియు దాదాపు 42 మంది సాక్షులు ఇంతకుముందే పరీక్షించబడిన వాస్తవ కారణంగా, మేము ఆలోచించేది ఏమంటే , ఈ పరిస్థితులలో కేసును బదిలీ చేయాలని మేము ఆలోచించుట లేదు.

13. మనం ఇక్కడ ఒక్క క్షణం ఆలోచించాలి మరియు కానీ ఈ పరిశీలనలు చేశాము:

పౌరుల తిరుగులేని ఆమోదాలు ఆధారంగా ప్రభూత్వం కొనసాగుతుంది. దేశ నిర్మాణము క్రిందికి ప్రజలు కలసికట్టుగా రావడానికి ముఖ్యకారణం పౌరుల ప్రాణాలు మరియు ఆస్తులు కాపాదు స్థితిలో ఎల్లప్పుడు ఉండాలనేది ప్రాథమిక సిద్దాంతాములు. నాగరిక దేశముగా, కొనసాగటానికి, ఏర్పాటూలుచేయిచటానికి, ఉనికిలోవుండటానికి ఇది ప్రదామిక, మార్పుచేయిచాలని సిద్ధాంతాలు. మనకునటూవంటి ప్రాథమిక హక్కులకు హామినిస్తూ ఈ వ్రాతయుల రాజ్యంగము క్రింద విధులు నిర్వహిస్తున్న దేశ మైనట్లయితే అది ఇంకా ఎక్కువ. రాజ్యాంగము యొక్క మూల నిర్మాణాలు లో భాగాలుగా, శాసన నిబంధనలు సవ్యంగానే, ఆప్రకారంగా నిర్వహింపబడును. తన పౌరులు మరియు ఇతర వ్యక్తుల ప్రాణాలను, అన్నివేళలా, కాపాడుటను నిశ్చిత పరచుకోవాలసినది ఏ దేశాకిని కైనా అని నిబంధమైన విధి అదే ఆస్తులను కూడా వరిస్తుంది. ఇది దేశము యొక్క ప్రాథమిక పాలన కర్తవ్యము. శ్రేయో రాజ్యాలును అల్లికతో వున్న దేశము యొక్క వీధుల విషయంలో నిచారణకు, ఈ దశలో మేలు పిలుపు నివ్వటంలేదు. దేశా నిర్మాణంలో అనివార్యమైన విది నిర్వర్తించ బడనట్లయితే అది దుఃఖించ వల్సిన పరిస్థితులు గా వుండును.

14. న్యాయ పాలన పౌరులను హక్కులను బలపర్చు ముఖ్యమైన యంత్రాంగాలు దేశము యొక్క న్యాయశాఖకు చెందుతుంది. న్యాయ పాలన రక్షింపబడుటకు ప్రాధమిక విధానములో , ప్రధాన శాఖ గా ఉన్న నేర చట్టము లో అనుభవజ్ఞులను కలగియుండును. నేరస్తులు శిక్షింపబడాలి మరియు అమాయకులు నిర్దోషులుగా బయటపడునట్లుగా క్రిమినల్ కోర్టులు విధులు నిర్వర్తించునట్లుగా స్వేచ్ఛ ఇవ్వాలి.

15. పబ్లిక్ ప్రాసిక్యూటర్ యొక్క విధి నిర్వహణ చాలా ముఖ్యమైనది. అతను ఎప్పుడు న్యాయంగా వ్యవహరిస్తూ భాధ్యతా బద్ధుడుగా ఉండాలి. ఏదో విధముగా నెరస్తుడుగా నిరూపణ పొందడానికి మాత్రం కావద్దు. కానీ, అదే సమయంలో, నిర్భయంగా సాక్షులను రాబట్టాలి. కాబట్టి, నేరస్థులు నిర్దోషులుగా తప్పించుకోరాదు. ఈ విధముగా చేస్తే తప్ప, సామాన్య మానవుడు, ప్రభుత్య పాలన మీదనే నమ్మకం కోల్పోతారు. అందువలన దేశ సమగ్రతను నిలబెట్టుటలొ అంతర్భాగమైన న్యాయానికి చేరువ దేశానికి వ్యతిరేకంగా నేరానికి పాల్పడినా మరియు ఏ కారణంగా దేశం శిక్షించడానికి చర్యలు తీసుకుంటుందని నేరస్థుడు తన మనస్సులో ఎప్పుడు పెట్టుకోవాలి.

16. ఎవరి ద్వారా నైన నేర చట్టము యొక్క గొప్పతనము నీరుగార్చు ప్రయత్నంలో సఫలమైనట్లైతే , అది అత్యంత ప్రమాదకరంగా చట్ట సౌధ న్నే కూల్చివేస్తుంది.

17. నియమితులైన ప్రత్యేక పబ్లిక్ ప్రాసెక్యూటర్ ఆశించినట్లుగా, ఉన్నత సిద్ధాంతలను నెలబెట్టడానికి మరియు నిర్దోషులుగా శిక్షింపబడకుండా, తగు శిక్షింప పడకుండా నేరస్థుడు

తప్పుమచ్చుకొనకుండా, కష్టతరమైన వీధి నిర్వహింసతరనేది, అందువలన ప్రస్తుత కేసులో అతి ముఖ్యమైన విషయం.

18. కేసులోని వాస్తవాలలో, ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఈమధ్యనే నియమించి ఒడివారని గమనిస్తూ, మరియు మా దృష్టికి తీసుకురాబడిన అతని యోగ్యతలను కూడా దృష్టిలో వుంచుకుని, ఈ దశలో, అతిని స్థానంలో వేరొకరిని "నియమించుటాన్ని మేము కోరుకోటంలేదు. కానీ, ఇది ఈ కేసు యొక్క గమ్యమునకు ముగింపుకాదు. ఆ ప్రకారంగా, మేము ఈ పిటిషన్ను పరిష్కరిస్తున్నాము:

i. నియమించబడిన ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ కూడా, తన విధులను న్యాయంగా మరియు నిష్పాక్షికంగా నిర్వహించటం లేదని వారు నమ్మలెని పక్షంలో, ప్రాసిక్యూషన్, డైరెక్టర్ ను ఆశ్రయించుటకు, అర్జీదారులకు స్వేచ్ఛ ఇవ్వబడినది.

ii) అందుమీదలు, ఆ డైరెక్టర్ (ప్రాసిక్యూషన్)అంశమును పరిశీలించి, తగిన చర్యలు తీసుకోవవలెను. పార్టీలకు రక్షణకు సంబంధించి, విచారిస్తున్న న్యామూర్తిని, లేక ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ గాని, లేక సంబందిత జిల్లా పోలీసు సూపరిండెంటును గాని, అర్జీదారులు రక్షణ కోరుతూ సంప్రదించవచ్చును, ఆ మీదట చట్ట ప్రకారం చర్యలు తీసుకోవలెను.

iii) సాక్ష్యాలు ఆధారంగా మరియు సంగతమైన చట్టం ఆధారంగా నిర్ణయించు, కోర్టుకు ఈ తీర్పులో చేసిన ఎలవంటి పరిశీలనకు అడ్డం కారాదని చెప్పవల్సిన అవసరం లేదు.

ఆ ప్రకారంగా, బదిలీ అర్జీ పరిష్కరించబడింది

.....న్యాయ

మూర్తి

(కె.ఎమ్.

జోసెఫ్)

.....న్యాయ

మూర్తి

(బి.వి.నాగరత్న)

న్యూ డిల్లీ,

జనవరి 30, 2023